# విలేజ్ బుద్ధతో సమగ్ర గ్రామీణాభివృద్ధి



కార్యక్రమంలో పాల్గొన్న విలేజ్‌బుద్ధ ప్రణాళిక నిపుణులు

**బెంగళూరు (హెబ్బాళ), న్యూస్ టుడే:** భారత గ్రామాల సమగ్రాభివృద్ధికి విలేజ్‌బుద్ధ ప్రణాళిక ఎంతో ఉపయోగపడనుందని భారతీయ పరిశ్రమల సమాఖ్య(సీఐఐ), ఎస్‌ఎంపీ సంస్థలు పేర్కొన్నాయి. శనివారం అత్తిబెలెలోని తట్లహళ్లిలో సీఐఐ, ఎస్ఎంపీలు సంయుక్తంగా తయారు చేసిన విలేజ్ బుద్ధ గ్రామీణాభివృద్ధి ప్రణాళిక ఆవిష్కరణ కార్యక్రమంలో సోషియల్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్టు అధ్యక్షులు షోజి షిబి మాట్లాడుతూ భారత్‌లోని పంచాయతీ స్థాయి గ్రామీణ వ్యవస్థలో విద్య, ఉపాధి, వ్యవసాయ మార్కెటింగ్, మంచి నీరు, రహదారుల వంటి సదుపాయాలకు కార్పొరేట్ సంస్థల సహకారం ఎంతో అవసరమన్నారు. విలేజ్‌బుద్ధ ద్వారా కార్పొరేట్ సంస్థల సేవా కార్యక్రమాలు ప్రతి గ్రామానికి విస్తరించి ఈ సదుపాయాలు మెరుగుపరిచేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జపాన్ కాన్సులేట్ అధిపతి నోబుకై యమాంటో మాట్లాడుతూ జపాన్ ప్రభుత్వం, బెంగళూరు నగరంలోని మెట్రో, నీటి వనరులు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలతో కుదుర్చుకొన్న ఒప్పందాలతో గ్రామాలు, నగరాల అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐఐ మాజీ అధ్యక్షులు ఎల్.కృష్ణన్, రేవా మైని తదితరులు పాల్గొన్నారు.